# నీవు నేర్పిన విద్య

మోచర్ల జయశ్యామల

నిలువు అద్దంలో చివరి సారిగా, సిగ సరిగా కుదిరిందో లేదోనని చూసుకొంటూ మెత్తని చీర కుచ్చెళ్లు సున్నితంగా సవరించుకుంటూ లేచింది ఛాయ.

ఎంతో శ్రద్ధగా, ఓర్పుగా గంటనుంచీ అలంకరించుకుంటున్న ఆమెను, అవతల గదిలో కూర్చున్న త్రినాధ్ చాలా శ్రద్ధగా తిలకిస్తున్నాడు. ఛాయ వ్యానిటీ బాగ్ చేతిలోకి తీసుకొని, హైహీల్సులో కాళ్ళు దూరుస్తుంటే యింకా చూస్తూ కూర్చోలేకపోయాడు. నెమ్మదిగా గదిలోంచి లేచి, హాల్లోకి వస్తూ, "ఎక్కడికైనా వెళ్లేటప్పుడు అడగకూడదంటారు. కాని, అడగక తప్పలేదు! ఎక్కడికి వెడుతున్నారో?" అడిగాడు మెల్లిగా.

వెళుతున్న ఛాయ ఆగి వెనుదిరిగి చూసింది. "అడగకూడదంటూనే అడుగుతున్నారేం? రోజూ చెప్పాలా? క్లబ్బుకు వెళుతున్నాను. అంది.

"ఈ వేళ వెళ్ళకపోతేనేం?" సౌమ్యంగానే ప్రశ్నించాడు త్రినాధ్.

ఏదో ప్రళయం ముంచుకు వచ్చినట్లుగా చూసింది ఛాయ! "ఇంకా నయం? నే వెళ్ళకపోతే ఎలా? నేవెళ్ళకపోతే అక్కడ ఒక్కపని సవ్యంగా జరగదు. రేపులేదు ఎల్లుండి, మాక్లబ్బు యూనివర్సరీ! ఏర్పాట్లు ఘనంగా చెయ్యాలని మా ప్రెసిడెంటుగారు చెప్పారు! వ్యానిటీ బాగ్ వూపుతూ చెప్పింది ఛాయ. ఆ కదలికలో పమిటచెంగు జారిపోవడం గమనించనట్లుగా నిలబడింది. అది చూసిన త్రినాధ్ కళ్ళల్లో లిప్తకాలం కోపం మెదిలింది. గ్రహించిన ఛాయ నిర్లక్ష్యంగా పమిట భుజంమీదకు తోసుకుంది,

"అదికాదు ఛాయా! ఎల్లుండికదా ప్రోగ్రాము! ఈ ఒక్కరోజుకి నీవు వెళ్ళకపోతే పనులేమీ ఆగిపోవు" నెమ్మదిగానే అడిగాడు త్రినాథ్.

"కుదరదని చెప్పాను! ఇంట్లో కూర్చుని ఏం చెయ్యాలి?" విసుగ్గా అడుగుతున్న ఛాయనో క్షణం పరిశీలించి చూశాడు త్రినాథ్. ఆమె ధోరణి అతనికి కోపం తెప్పించింది. అయినా మార్దవం వుట్టిపడుతున్న కంఠంతో "ఛాయా! నాకు రెండు రోజులుగా జ్వరం వస్తూందని తెల్సా?" అనడిగాడు.

"తెలుసు!" అది వెంటనే. "ఈ రెండు రోజులుగా నేను భోజనం చెయ్యడంలేదని, లంఖణాలని తెల్సా?"

"తెలుసు!" అయితే ఏంచెయ్యమంటా వన్నట్లుగా చూసింది ఛాయ.

ఆమె సమాధానాలు అతనిలోని సహనాన్ని నశింపచేసాయి. "తెల్సు! అన్నీ తెల్సు నీకు! కట్టుకున్న వాడికి రెండురోజులుగా జ్వరమని తెల్సు. లేవడం లేదని తెల్సు. భోజనం చెయ్యడం లేదని తెల్సు! అయినా నీ సరదాలు నీవి, నీ తిరుగుళ్ళు నీవి! అంతేనా?" కోపంగా అన్నాడు త్రినాథ్.

ఛాయ అతని కోపానికి దడిసిపోలేదు.,

"ఎందుకింత కోపం! మీకు జ్వరం వచ్చినా భోజనం చెయ్యకపోయినా ఏంలోటు జరుగుతోంది. యింటినిండా పని మనుషులున్నారు. వంటమనిషి వుంది. మీకు జ్వరం వస్తే ఇంట్లో కూర్చుని నేను చేసే దేముంది?" అంది శ్రీనాథ్ వంక సూటిగా చూస్తూ.

బాధగా చూసాడు భార్యవంక శ్రీనాథ్.

"ఎంత మూర్ఖురాలివి. వంట్లో అనారోగ్యంగా వున్నప్పుడు అయినవాళ్ళు, ఆత్మీయులు దగ్గరుండాలని కోరుకుంటాము. రెండు రోజులుగా అనారోగ్యంతో వున్న నేను, భార్యగా నీవు నా దగ్గరుండాలని కోరుకోవటం తప్పా?" ఆవేదనగా అన్నాడు.

"అయితే, యిప్పుడేం చెయ్యమంటారు. యింట్లో కూర్చుని దాసీదానిలా సేవచేస్తూండమంటారు. అంతేనా?" గొంతు పెంచి గట్టిగా అడిగింది ఛాయ.

"లేదు, ఛాయా! లేదు! నువ్వనుకున్నట్లు నా మనస్సంత సంకుచితం కాదు. నాలుగు రోజుల క్రితం ఏం జరిగిందో గుర్తుందా నీకు! మన ప్రేమానురాగాలకు చిహ్నంగా తార. దానిని మనం ఎంతో అల్లారుముద్దుగా చూసుకోవల్సిన సంగతి. దానిని తల్లిగా నువ్వేనాడూ ప్రేమించలేదు. దాని ఆలనా, పాలనా చూసేదెవరు? యింట్లో పని మనుష్యులు. కాని, నీ ప్రవర్తనతో ఆ పసి మనస్సుకు ఎంత దూరమవుతున్నావో తెల్సా! దాని పుట్టిన రోజున నిన్ను యింట్లో ఉండమని అడిగాను, తార అడిగింది. ఉన్నావా? క్లబ్బులో ఏదో ముంచుకుపోతున్నట్లు పోయి, రాత్రి పది దాటాక వచ్చావు. ఈ లోపున తార 'అమ్మ రాలేదేం నాన్నా!' అని ఎన్నిసార్లు అడిగి, నా హృదయాన్ని తూట్లు పొడిచిందో నీకు తెలియదు. దాని ఆరాటం చూడలేక, తెచ్చిపెట్టుకున్న విసుగుతో కసిరితే వెక్కి వెక్కి ఏడుస్తూ,

## వానకారు

వేసవి మోత పంపివైచి
వానకారు చనుదెంచెను
సకలావని యంతటిలో
చైతన్యము ప్రభవించెను

కరుల పిండు పోలె జలద
ఖండమ్ముల దండు సాగె
ఢమ ఢమ గర్జారవముల
తటిల్లతాతతులు రేగె

కలగానము సేయు పికము
గళము మూత పడిపోయెను
మూల మూల నొదిగి యెటులొ
కాలము గడుపుచు నుండెను

మింట మొయిలు చూచి నెమ్మి
జంట నాట్య మొలికించెను
కర్షకు మానస మందున
హర్ష రేఖ ఉదయించెను

వానగాలి సోకి భేక
ధ్వానమ్ములు శృతిమించెను
గల గలమని నదీనదములు
గంతులిడుచు పయనించెను

వయసువున్న కన్నెయెదలో
వలపు తీవ చిగురించెను
కాబోయే వరుని రూపు
కన్నుదోయి యూహించెను

మిసిమి మేలి వసనంతో
వసుధ నేడు శోభించెను
పరువంలో మురువు లొలుకు
తరుణి పగిది భాసించెను.

— కొండముది అన్నపూర్ణ కనకవల్లి

నిద్రపోయింది. ప్రముఖ్యం. దానికీ, నాకూ కావల్సింది పనివాళ్ళ గౌరవం, వంటవాళ్ళ వినయం కాదు. తల్లిగా నీ ప్రేమ దానికి, భార్యగా నీ అనురాగం నాకు కావాలి ఇలా నీ కెన్నోసార్లు చెప్పాను. కానీ, నీ మనస్సు మార్చుకోవడం లేదు!" అంటూ ఆగిపోయాడు.

"హమ్మయ్య! అయిందా అయ్యగారి ఉపన్యాసం!" అంటూ చేతి వాచీ చూసుకున్న ఛాయ "అరె! టయిము దాటిపోతుంది. నేను వెళ్తాను." అంటూ కాలు కదపబోయింది. "ఆగు!" అంటూ గర్జించాడు త్రినాధ్. అదిరిపడి నిలబడిపోయింది ఛాయ." నేనింత చెప్పినా నీ మనస్సు కెక్కలేదన్న మాట. నువ్వివాళ క్లబ్బు కెళ్ళటానికి వీల్లేదు!" తీవ్రంగా ఆజ్ఞాపించాడు త్రినాధ్.

ఛాయకు పౌరుషం ముంచుకు వచ్చింది. "ఏం, ఎందుకు వెళ్ళకూడదు? నేనివాళ వెళ్ళి తీరాలి కావాలంటే రేపుంటాను!" అంది మొండిగా. త్రినాధ్‌లో ఆవేశం రెచ్చిపోయింది. "రేపుంటావా? ఏం నామీద జాలి చేతా? నేనివాళ వెళ్ళొద్దన్నాను. అంతే వెళ్ళకు!"

ఛాయలో కోపం, అసహనం, అభిమానం, నరనరాల్లో నిండుకున్నాయి. 'ఛీ!' అంటూ చేతిలోని బాగ్ ఓ మూలకు విసిరికొట్టి, "నేను స్వేచ్ఛగా, ఆనందంగా, సంతోషంగా తిరగటం వుండటం మీకిష్టం వుండదు. నా ఆనందానికి అడ్డురావడమే మీ ధ్యేయం!" అంది విసురుగా.

"నోర్ముయ్!" అసలే జ్వరం, లంఖణాలు ఆపైన కోపంతో విసవిసలాడుతూ, ఛాయ మీదకు చెయ్యెత్తాడు. కాని అంతలోనే నిగ్రహించుకొంటూ "నన్ను పశువును చెయ్యకు నీ మాటలతో! నీవు సంతోషంగా, ఆనందంగా వుంటే చూడలేనివాడినా! ఎలా అనగలిగావు, ఛాయా! ఒక సమయమూ, సందర్భమూ లేకుండా భర్త, ఇల్లు, పిల్లలని [illegible] తిరుగుతూన్నా చూసీ చూడనట్లూరుకున్నాను ఎందుచేత? చేతగాకకాదు. నీ ఆనందానికి ఇష్టాలకి అడ్డురాకూడదనే! స్వేచ్ఛగా తిరుగుతున్నాను, నా ఇష్టంగా బ్రతుకుతున్నాను అని నువ్వనుకుంటున్నావ్! కాని, అది స్వేచ్ఛగాదు. నువ్వు నీ చేతులతో పాతాళానికి మెట్లు పరుచు కుంటున్నావు. నైతికంగా పతనం చెందుతున్నావ్....!" త్రినాధ్ చివరి మాటలకి ఛాయ గడగడ వణికింది. "నేను....నేను .... పతనం చెందుతున్నానా?"

"అక్షరాలా! అయినా నీకు ఆఫీసరు విద్యాసాగర్‌తోను స్నేహమేమిటి? అతనెలాటి వాడో నీకు తెల్సా? కన్నుపడిన ఆడదానిని వదిలిపెట్టేరకం కాదు అతను. అతనికి మంచి పేరు లేదు విద్యాసాగర్ భార్య క్లబ్బు



— పి. వి. సాయిరాం.

మెంబరే కావచ్చు నీ స్నేహితురాలేకావచ్చు విద్యాసాగర్‌తో నువ్వు సోషల్‌గా మూవ్ అవొచ్చు. కాని, అతనితో రాత్రి పగలూ కార్లలో తిరగడం దేనికి? సినిమాలూ, షికార్లూ దేనికి? నువ్విలా అతనితో తిరుగుతుంటే నేను నా ఫ్రెండ్సందరిలోనూ తలెత్తుకొని తిరగలేక పోతున్నాను." అతని మాట పూర్తికాకుండానే అందుకుంది ఛాయ.

"ఏం! అంత మీరు తలెత్తుకుని తిరగలేని పని నేనేం చేసాను?" అతనితో తిరిగినంత మాత్రాన తప్పేమిటి?

"ఎంత పిచ్చిదానివి! పెళ్ళయిన ఆడదానివి. పరాయి మగవాడితో తిరిగితే తప్పేమిటీ అనడుగుతున్నావా? నువ్వు నిజంగా తప్పుచేసివుండక పోవచ్చు. అటువంటప్పుడు అనవసరంగా అల్లరి పాలు కావడమెందుకు? మొన్నటికి మొన్న విష్ణువర్ధన్ ఏమన్నాడో తెల్సా! "ఆడదానిలా చేతులు ముడుచు కూర్చున్నావేమోయ్! మీ ఆవిడ అలా తిరుగుతుంటే. అదే నేనయితే నాలుగు తన్ని యింట్లో కూర్చోపెట్టేవాడిని" అని.

ఛర్రున లేచింది ఛాయ ఆ మాటలకు. తన్నులు తినడానికి నేనేం తప్పు చెయ్యడం లేదే! తన భార్యనే తన్నుకోమనండి. తన భార్య జల్సాగా తిరుగుతూవుండి వుంటుంది. అందరూ అలాగే ననుకున్నాడల్లేవుంది మీ స్నేహితుడు!" అంది అక్కసుగా.

"జెలసీగా మాట్లాడకు. ఆవిడ సినిమాల కెళ్ళినా, షికార్ల కెళ్ళినా భర్త యింటికి వచ్చే వేళ యింట్లో వుంటుంది. అతనికి కావలసినది స్వయంగా సమకూరుస్తుంది. పిల్లల్ని శ్రద్ధగా చూసుకుంటుంది. ఇల్లు చక్కగా తీర్చి దిద్దుకుంటుంది. ఇంటికి వచ్చిన అతిథులను ఆదరంగా ఆహ్వానిస్తుంది." భర్త అలా మరో స్త్రీని మెచ్చుకుంటుంటే ఛాయ స్త్రీ హృదయం భగ్గుమంది. "పాపం! ఆవిడలా కూపస్థమండూకంలా యిల్లు కాసుకొని కూర్చోలేదని మీకు బాధగా ఉందా?"

త్రినాథ్‌లో సహనం చచ్చిపోయింది పూర్తిగా. "నువ్వు నిజంగా మూర్ఖురాలివి. సంసారాన్ని స్వర్గంగా చేసుకోవాలనే తలంపే వుంటే, నువ్వు ఇలా ప్రవర్తించవు. స్వేచ్ఛా, హక్కూ అంటూ మాట్లాడవు. స్త్రీని గౌరవించాలి, పూజించాలనీ నాకు తెలుసు. కాని అదెప్పుడు సాధ్యం? స్త్రీ స్త్రీగా వున్నప్పుడు. తెల్సిందా! నీ ఈ చిన్న యిల్లునే దిద్దుకోలేనిదానివి, ఆ క్లబ్బులో నువ్వు సాధించే దేమిటో, ఎదుటివారికి నీ వెలా ఆదర్శప్రాయమవుతావో నాకనూహ్యంగా వుంది. నువ్వు ఎంత చదువుకున్నా ఎంత స్వాతంత్ర్యం వున్నా, ఆడదాన్నని గుర్తుంచుకో చాలు. స్త్రీగా నీకు కొన్ని హక్కులూ, కొంత స్వేచ్ఛా ఉండాలని నేను కోరలేను గాని, అది నీ బ్రతుకును, నిన్ను కట్టుకున్న నా బ్రతుకును కాల్చేదిలా వుండకూడదు. ఆడది మగవాడి పాలిట వెలిగించే దీపమే కావాలి. లేకపోతే ఆ మగవాడి బాధ పగవాడికికూడా వద్దు." రెండు రోజులుగా అభోజ్యంగా వున్న త్రినాథ్ స్వరం నీరసంగా పలికింది. నుంచోడానికి కూడా ఓపిక లేనట్లుగా ఓ కుర్చీలో కూర్చుండిపోయాడు.


"అయితే....అయితే....మీరు నా వల్ల చాలా బాధ పడుతున్నారన్న మాట!" భర్త కళ్ళల్లోకి సూటిగ చూస్తూ అడిగింది ఛాయ.

బాధగా కణతలు నొక్కుకున్నాడు "నేను చెప్పేది నీకు సరిగా అర్థం కావడంలేదు, ఛాయా! నేను పగలల్లా ఆఫీసులోపని చేసి అలసిన మనసుతో యింటికి రాగానే చిరునవ్వుతో నువ్వు నా కెదురు రావాలని కోరుకుంటాను. అలా నా కోసం ఎదురు చూస్తూ వున్న నిన్ను చూడగానే నా అలసట పూర్తిగా ఎగిరిపోతుంది. చిర్నవ్వుతో ఓ కప్పు కాఫీ

అందిస్తే....నాకెంత తృప్తిగా, ఆనందంగా వుంటుందో ! కాని, అటువంటి మధురమయిన రోజు నా వైవాహిక జీవితంలో ఒక్కటయినా వుందో, లేదో ! పోతే తార, నిండా రెండేళ్లు నిండని పసిపిల్ల. అనుక్షణం తల్లికోసం తపించే వయసు. కాని, దానిని ఒక్కసారైనా తల్లిగా లాలించే తీరిక నీకుండదు. ఇంక అది పెరిగి పెద్దదయితే, దాని మనసులో తల్లిగా నీ కెంత స్థానమివ్వగలదో ఆలోచించు !" త్రినాథ్ చిన్నగా, గంభీరంగా చెబుతున్న మాటలు ఛాయ హృదయానికి సూటిగా తగిలాయి. ఏదో అర్థంకాని బాధతో కళ్ళు చెమర్చాయి. అరచేతిలో చిరుచెమటలు పట్టింది. ఏదో అనాలని పెదవులు విప్ప బోయింది కాని, గొంతులో దుఃఖం గుర గుర లాడింది.

ఆమె అవస్థ గమనించిన త్రినాథ్ మనస్సు ద్రవించింది. నెమ్మదిగా లేచి భార్య దగ్గరగా వచ్చి, ఆమె చుబుకం క్రింద కుడి చేతి చూపుడు వ్రేలుంచి, తల ఎత్తి, ఆమె విశాల మయిన కాటుక కన్నులలోకి చూస్తూ ఏదో రహస్యం చెబుతున్నట్లుగా అన్నాడు త్రినాథ్. "ఛాయా ! నీ సౌందర్యాన్ని, నీ గుణ సంపదని చూసి వలచి, వలపించుకొని, ఏరి కోరి అయిన వాళ్ళని కాదని, నిన్ను నా దాన్నిగా చేసుకున్నాను నేను నిన్నెంతగా ప్రేమిస్తున్నానో నీకు తెలుసు. ఒక్క నిముషం నిన్ను చూడకపోయినా, నీతో మాట్లాడకపోయినా నిలువలేనని నీ తెలుసు అటువంటిది నీవు నన్ను నిర్లక్ష్యం చేసి తిరిగితే నాకీ బ్రతుకే నిస్సార మనిపిస్తుంది ఛాయా....! త్రినాథ్ కంఠంలో ఎక్కడో సన్నని జీర. ఛాయ మాట్లాడ లేదు. ఆమె నేత్రాలలోని కన్నీళ్ళు చెక్కిళ్ళ మీదకు జారాయి.

"ఛ ! నిన్ను బాధపెట్టాలనేది నా అభిమతం కాదు. ఛాయా ! ఇలు పట్టనుండా తిరిగితే నాకు బాధనిపించదూ ! నువ్వలా కన్నీళ్ళు పెట్టకూడదు. ఈ మధ్య కాలంలో



# ఆరోగ్యనిధి

డా॥ ఎన్. ఆంజనేయులు

## 36. ఊపిరికుట్టు

దగ్గు, కొద్దిపాటి జ్వరం, ఊపిరి పీల్చుకునే టప్పుడు ఛాతీలో ఏదో ఒక చోట నొప్పి ఈ మూడు లక్షణాలు వుంటే ఆ వ్యాధిని ఊపిరికుట్టు అంటారు అలాటి నొప్పికి ఏ అనాసిన్ మాత్రలో వేసుకుంటూ కాలం వెళ్లబుచ్చటం సముచితం కాదు. ఊపిరితిత్తుల పైన 'ప్లూరా' అను రెండు పొరలు వుంటాయి ఆ రెండు పొరలు చాలా సున్నితంగా వుంటాయి. దగ్గు ఎక్కువగా వుంటే కొన్ని క్రిములు ఊపిరితిత్తులనుండి బయటకుచేరి ప్లూరాను గరుకుగా చేస్తాయి. దానివల్ల ఊపిరి పీల్చుకున్నపుడు ఊపిరితిత్తులు వ్యాకోచిస్తాయి రెండు పొరలు ఒకదానినొకటి రాసుకొనటం వల్ల నొప్పి వస్తుంది. ఒక్కొసారి ఈ గరుకు ప్రదేశం ఎక్కువగా వుంటే రోగి గట్టిగా గాలి పీల్చుకోలేడు. స్థిమితంగా వుండలేడు. ఈ నొప్పి అనాసిన్ లాటి మందులకు తగ్గదు పెన్సిలిన్ గాని మరే అంటిబయొటిక్ గాని వాడాలి. దానితోబాటు దగ్గును తగ్గించే మందులు వాడటం కూడా మంచిది ఊపిరికుట్టుకు మంత్రాలు వేయించటం, పై పూతలు పూయించటం మనప్రాంతంలో ఎక్కువగా చూస్తుంటాం. అవన్నీ మూఢ నమ్మకాలు. ఆ నమ్మకాలను మానుకొని సరయిన వైద్యం చేయించుకోవటం వుత్తమం.

మన యిద్దరి మధ్యా ఎంతోదూరం పెరిగింది. మనలో ఆనందం తగ్గింది. మనలో కలతలుండకూడదని, మన సంసారంలో చీలికలు రాకూడదని. కోరుకుంటున్నాను." అంటూ త్రినాధ్ ఆమె కన్నీరు తుడవబోయాడు.

కాని, అంతలోనే ఛాయ చటుక్కున ఒక అడుగు వెనక్కి వేసింది, విచిత్రంగా తలెగరేస్తూ. "అసలు నాకీ క్లబ్బుకీ, వాటికీ వెళ్ళడం ఎవరు అలవాటు చేసారు ! మీరు కాదూ ? నల్గురిలోను సోషల్ గా తిరగాలని నాకు పాఠాలు నేర్పింది మీరు కాదూ ?" రోషంగా అడుగుతున్న ఛాయ మాటలకు నిర్విణ్ణుడై చూశాడు త్రినాధ్.

"ఇవన్నీ మీరు నేర్పిన విద్యలు కాదూ ? ఇప్పుడు నెపమంతా నా మీద వేస్తున్నారు!" ఛాయ గొంతులో దుఃఖం, రోషం తారాట్లాడుతున్నాయి.

"నిజమే, ఛాయా ! నిజమే ! ఒప్పుకుంటాను. నేనో ఆఫీసర్ని. ఈ నవనాగరిక సమాజంలో ఓ స్టేటస్ వున్న వ్యక్తిని నా భార్యగా నీకు గుర్తింపు వుండాలని కోరుకున్నాను. అక్కడే నేను పొరబడ్డాను. అయితే, నీకున్న స్వేచ్ఛని నీవు సక్రమంగా వినియోగించుకోవడంలేదు. నేను 'సోషల్" అన్నది నీకు వేరే అర్థమిచ్చింది. నేనెప్పుడూ, ఏ విషయంలోను కూడా నీకు అసంతృప్తి కలిగించలేదు. మరి, ఎందుకు ఆవిద్యాసాగర్ వెనుకపడి తిరుగుతున్నావో నాకర్థం కావడంలేదు అది నీకూ, నాకూ, తలవంపులన్న విషయం నీకు తట్టలేదా ? సక్రమంగా వినియోగించుకొనే వాళ్ళకే స్వేచ్ఛా స్వాతంత్ర్యం. ఈ మాయా ప్రపంచంలోకి కీర్తి దాహంతో పరిగెత్తితే ఇదిగో యిలాగే పతనం తప్పదు. నువ్వు విరాళాలు, మహిళా సమాజాలు, క్లబ్బులు అంటూ తిరిగినా నీమీద నాకు కోపంలేదు ఛాయా! యింతటితో జరిగింది మర్చిపోదాం ఇంక ముందయినా ఓ యింటి యిల్లాలుగా నడుచుకోమని చెబుతున్నాను!" త్రినాధ్ మాటలలా పూర్తయినాయో లేదో ఛాయ అందుకొంది.

"పతనం. పతనం అంటారు ! ఎవరు పతనం చెందారు ? అలవాటయినది మానుకోగలమా ? క్లబ్బుకు వెళ్ళొద్దనడంలో మీ వుద్దేశ్యమేమిటి ? మీకెన్నాళ్ళనుంచో సిగరెట్టు అలవాటు ! యిప్పుడు మానెయ్యమంటే మానెయ్యగలరా ?" సూటిగా అడిగింది.

"దానికీ, దీనికి ఏమిటి సంబంధం ?" నొసలు చిట్లించి అడిగాడు త్రినాధ్

"ఎందుకు లేదు సంబంధం ! మిమ్మల్ని సిగరెట్టు కాల్చొద్దు మానెయ్యమంటే మానెయ్యగలరా ! నేనూ అంతే ! మానుకోమంటే నా వల్ల కాదు. ఒక్కరోజు వెళ్ళకపోయినా నాకు పిచ్చెక్కినట్లు వుంటుంది."

"ఛాయా !" త్రినాధ్ అరుపుకి హాలంతా అదిరి పడింది. కోపంతో వూగిపోతున్నాడు త్రినాధ్. "మానేయమంటే మానలేవూ ! కట్టుకున్న మొగుడు జ్వరంతో పడి వుంటే యింట్లో వుండాలని ధ్యాస నీకు లేదు. నోరు తెరిచి అడిగితే వుంటా వనుకున్నాను. సమయమూ, సందర్భమూ లేకుండా, యిల్లు వాకిలీ పట్టకుండా తిరుగుతానంటే, అది నేను నేర్పిన విద్యలే నంటావ్ ! సరే అయితే యింకో పాఠంకూడా చెబుతున్నాను విను. నువ్వీ రోజునుంచి అత్యవసరమయితే తప్ప కాలు కదపడానికి వీల్లేదు. ఈ పూట నించే యింట్లో పనిమనుషులను, వంట మనిషిని తీసేస్తున్నాను పనిలోంచి యింక అవన్నీ నీవు స్వీకరించవలసిన బాధ్యతలు. ఈయింటి యజమానురాలుగా, నా యిల్లాలుగా, ఆ చంటి దానికి తల్లిగా వుండాలని చెబుతున్నాను. అలా కాదు, ఈ మాటలు పెడచెవిని పెట్టి వెళ్ళావు ! ఆపైన నీయిష్టం! విద్యాసాగర్‌తో

# ముద్దై తరగతోడు

యియ్యాల మీబాబు యిట్టిమూర్తులాం
సెక్రాన్ని మా డైవోర్ల సేతి కొగ్గిసి
అత్తోరింటికిలగెత్తి బుడుంగునమునిగిపోనాడు
యింక వోరికుంటాదిరా మా ముందు
నిల్సేటి సత్తువ ?
మా నెత్తిమీద యింకా సేతులెట్టాలని
మీ రేసేదో ఆలోసిత్తె
ఆ[illegible] వున్న గంగమ్మ తల్లే
పొంగి పొంగి ఆకాసేన్ని మింగి మింగి
మీ బాబుకాడికి తొక్కేత్తాద్రొరే... తొక్కేత్తాది
పొగరు తగ్గని మీ సేతు లింకా
కొట్టుకపోతూ కొట్టుకపోతూ
మా కుత్తుక నొక్కాలని సూత్తే
మీ పాపాల పాలు దిగమింగి
యెప్పుడెప్పుడా అని సూత్తున్న
కాలనాగు బుస్సునా నెగిసి కసిక్కిన
కాటేత్తాదిరా....
యింకేటీ సేతకాక మా స్సేతుల్లో
యిసపు సూదులు గుచ్చబోతావు
అప్పుడే మా సేతిలోని తిసూలం
మీ గుండెల్లో సరాసరి దిగబడ్డదెహే....
యేవి దిక్కూనేక నీలు మింగేత్తూ
బొంబుల్లా ఆటిని మా మీద ఉమ్మతావు
అప్పుడే మీ సీస్పప్పసులు సూడనేక
మూసుకున్న మూడోకన్ను
సర్రన తెరుసుకుంటాదిరా....
స్సెనంలో మీరంతా మాడిమసైపోతారు
అప్పోల ఆ బూడిదొంటనిండా పులుముకోని
వొల్లేమర్సి గెంతులేయం
యింటింటికీ తిరిగి మీలాటోలు
మల్లీ మల్లీ పుట్టుకొచ్చకుండ సూసుకుంటూ
పాటుపడండెహే పాటుపడండెహే....
అప్పుడే సాపాటు
అప్పుడే సాపాటు అంటాంరా అంటాం!

—రంధి సోమరాజు

---

నన్నా తిరుగు! యింకేమన్నా చెయ్యి! ఈ యింటి గడప దాటిన మరుక్షణం ఈ ఇల్లు నీదని మర్చిపో! తిరిగి ఈయింటి దాపులకు రాకు. వచ్చినా ఈ ఇంటి తలుపులు, నా హృదయ ద్వారాలు నీపై తెరుచుకోవని గుర్తుంచుకో! నువ్వాలోచించుకొని నీకేది భావ్యమనితోస్తే అది చెయ్యి. బలవంతం లేదు!" అంటూనే చకచక గదిలోకి వెళ్ళిపోయాడు శ్రీనాధ్.

అతని మాటలకు తల తిరిగిపోయింది ఛాయకు. ఒక్క క్షణం అతనేమన్నాడో గుర్తురాలేదు. వచ్చాక తుఫాను గాలికి వూగే చిగురు టాకులా వణికి పోయింది. భర్త వెళ్ళిన వేపే పిచ్చిదానిలా చూసిం దాక్షణం. ఆ గది గుమ్మంలో నిలబడిన తార నోట్లో వేలేసుకొని, ముద్దబంతి పూవులా బొద్దుగా, పసిడి బొమ్మలా వున్న తార, అమాయకంగా చూస్తోంది తల్లివంక.

అలా చూస్తున్న కూతురివంక చూడగానే ఛాయ మాతృ హృదయంలో సంక్షోభం చెలరేగింది. ఎంతైనా స్త్రీ హృదయం. రెండు చేతుల్లో ముఖం దాచుకొని, ప్రక్కనేవున్న సోఫాలో కూలబడింది. శ్రీనాధ్ తీర్పు ఆమె కాళ్ళకి బంధంకాగా, ఆ యింటి గడప దాటే ప్రయత్నం చెయ్యలేక పోయింది, తన సంసారం విచ్ఛిన్నం కావడం యిష్టంలేక ఇప్పుడేకాదు, అసలింకెప్పుడూ ఆ ధైర్యం చెయ్యలేదు కూడా కాస్తో, కూస్తో వివేకం వున్న ఛాయ. ★